ఓం శాంతి 27-8-12 మధువనం

### విశేష అటెన్షన్

# జ్వాలాముఖి యోగ తపస్సు కోసం సూచనలు

### దాదీ జానకిగారి స్మృతి పత్రము

ప్రాణప్రదమైన అవ్యక్తమూర్త బాప్‌దాదాకు అతి గారాల పిల్లలు, సదా తీవ్ర పురుషార్థ తపనను అగ్ని రూపంగా చేసేవారు, లైట్ మైట్ సంపన్నంగా శ్రేష్ఠ స్థితిని అనుభవం చేసే నిమిత్త టీచర్లు మరియు సర్వ బ్రాహ్మణ కులభూషణ సోదరసోదరీలు,

ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర స్మృతులు స్వీకరించండి.

తర్వాత సమాచారము – దాదీజీ ఐదవ స్మృతి దివసము నాడు విశేషంగా బాప్‌దాదా మరియు అడ్వాన్స్ పార్టీనుండి లభించిన సూచనల ఆధారంగా ఈరోజు ఈ ఉత్తరాన్ని ప్రత్యేకించి వ్రాస్తున్నాము. “పిల్లలూ! మీ యోగము లైట్ మైట్‌తో సంపన్నమైన జ్వాలాముఖి యోగముగా ఉండాలి, దీని ద్వారానే పాత స్వభావ సంస్కారాల సంస్కారం జరుగుతుంది, అంతే కాక సర్వాత్మలు దుఃఖము, అశాంతి నుండి ముక్తిని పొంది ముక్తిధామము తమ ఇంటికి వెళ్ళగలరు అనగా ముక్తి జీవన్ముక్తి ద్వారాలు తెరుచుకుంటాయి మరియు సేవలు కూడా స్వతహాగా వృద్ధిని పొందుతాయి” అని గత సీజన్‌లో కూడా బాప్‌దాదా పదే-పదే చెప్పారు. సేవలైతే బాగా జరుగుతున్నాయి కానీ పరివర్తన కోసం మరియు సుఖమయ ప్రపంచం కోసం ఇప్పుడు  జ్వాలాముఖి యోగము కావాలి అని దాదీజీ కూడా ఇదే సూచనను ఇచ్చారు.

ఈరోజు జరిగిన మా మీటింగ్‌లో ఇదే సలహా వెలువడింది – ఇప్పుడు బాబా అవతరణలో ఇంకా షుమారు ఒకటిన్నర నెల ఉంది. 18 అక్టోబర్‌నాడు బాప్‌దాదా డబుల్ విదేశీ పిల్లలను కలుసుకోవడానికి విచ్చేస్తారు. దానికన్నా ముందు 1 సెప్టెంబరు నుండి 15 అక్టోబర్ వరకు విశేషంగా జ్వాలాముఖి యోగ అభ్యాసము చేద్దాము మరియు చేయిద్దాము తద్వారా స్వ స్థితి సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవుతుంది,  అంతే కాకుండా ప్రతి జోన్ మరియు ప్రతి సేవాకేంద్రము నిర్విఘ్నంగా అవ్వాలి అన్న బాప్‌దాదా ఆశ కూడా పూర్తవుతుంది.

ఈ రోజు ఈ ఉత్తరాన్ని ఈ మెయిల్ ద్వారా మీ అందరికీ పంపడంలోని లక్ష్యము ఏమిటంటే 1 సెప్టెంబర్ నుండి మీ సంబంధిత సేవాకేంద్రము/ఉప సేవాకేంద్రము మరియు గీతా పాఠశాలలలో ప్రతి రోజూ ఒక గంట విశేషంగా జ్వాలాముఖి యోగమును పెట్టండి. అందులో ఉదయం మురళి తర్వాత అరగంట మరియు సాయంత్రం 7గం॥ల నుండి 7.30 వరకు ప్రతి ఒక్క బ్రహ్మ వత్స సంగఠిత రూపంలో యోగాభ్యాసమును తప్పక చెయ్యండి.

జ్వాలాముఖి యోగము అని దేనిని అంటారు, అందుకు ఎటువంటి పురుషార్థము అవసరము? ఏ అభ్యాసము చెయ్యాలి? ఏ ఏ ధారణలపై ప్రత్యేక శ్రద్ధను ఉంచాలి? ఇటువంటి స్మృతి వలన కలిగే లాభాలు ఏమిటి వంటి అంశాలను సంక్షిప్తంగా వ్రాస్తున్నాము. దయచేసి జోన్ ఇన్‌ఛార్జ్ టీచర్ అక్కయ్యలు, సేవాకేంద్రము/ఉప సేవాకేంద్రముల ముఖ్య సోదరీలు ఈ విషయాన్ని విశేషంగా అండర్‌లైన్ చేసుకుని పురుషార్థం యొక్క రేస్ చెయ్యండి. 15 అక్టోబర్‌కల్లా మీ మీ క్లాస్ యొక్క పూర్తి రిజల్ట్‌ను బాప్‌దాదా వద్దకు పంపండి. 18వ తారీఖున పిల్లలైన మనల్ని కలవడానికి అవ్యక్త బాప్‌దాదా వచ్చినప్పుడు వారికి మనందరి రిజల్టును వినిపించవచ్చు. అచ్ఛా. అందరికీ చాలా చాలా స్మృతులు...

ఈశ్వరీయ సేవలో,
బి.కె. దాదీ జానకి

### లైట్ మైట్ సంపన్నమైన (జ్వాలాముఖి) యోగ తపస్సు

**పరిభాష**

1. జ్వాలాముఖి స్మృతి అనగా లైట్ మరియు మైట్ హౌస్ యొక్క శక్తిశాలి స్థితి, ఇందు కోసం విశేషంగా జ్ఞాన స్వరూపము యొక్క అనుభవిగా అయ్యి శక్తిశాలిగా అవ్వండి.

2. జ్వాలాముఖి స్మృతి అనగా స్వయాన్ని శక్తిశాలి ఆత్మగా భావించి ఒక్క పరమాత్మ తండ్రితో కంబైన్డుగా అవ్వడము.
3. దేహి అభిమానిగా అయ్యి బాబా స్మృతితో శక్తిశాలి స్థితిని అనుభవము చెయ్యడమే జ్వాలాముఖి స్మృతి.
4. దేహము మరియు దైహిక ప్రపంచం నుండి దూరంగా మూలవతనంలో బాబా తోడును అనుభవం చెయ్యడమే జ్వాలాముఖి స్మృతి.
5. ఆత్మలోని ఏడు గుణాలను అనుభవం చేస్తూ బాబా ప్రేమలో లీనమవ్వడమే జ్వాలాముఖి యోగము.
6. సదా లైట్ యొక్క వలయంలో ఉంటూ సర్వశక్తుల కిరణాలను వ్యాపింపజేసే అనుభవమే జ్వాలాముఖి యోగము.
7. మనసు, బుద్ధి, హృదయము, మెదడు, శరీరమును స్థిరంగా చేసుకుని మాస్టర్ బీజరూప స్థితిని అనుభవం చెయ్యడమే జ్వాలాముఖి యోగము.

## పురుషార్థము మరియు అభ్యాసము

1. జ్వాలా స్వరూప స్థితి కోసం సదా స్మృతి అనే లింక్ జోడింపబడి ఉండాలి, పదే పదే లింక్ కట్ అవ్వకూడదు.
2. విస్తారంలోకి వెళ్ళినప్పటికీ సారము యొక్క స్థితిలో ఉండే అభ్యాసము తగ్గకూడదు. విస్తారంలో సారాన్ని మర్చిపోకూడదు. తినండి, త్రాగండి సేవ చెయ్యండి కానీ అతీత స్థితిని మర్చిపోకండి.
3. శక్తిశాలి స్థితి కోసం నిరంతరం బాబాతో పాటు హృదయపూర్వక సంబంధం ఉండాలి.
4. కర్మలలోకి వస్తూ, రమణీకతలోకి వస్తూ, సంబంధ సంపర్కాలను చూసుకుంటూ కూడా అతీతంగా అయ్యే అభ్యాసం ఉండాలి. సంబంధం మరియు కర్మలలోకి రావడము సహజమైనట్లుగా అతీతంగా అవ్వడము కూడా సహజమవ్వాలి. అతి సమయంలో ఒక్క సెకండులో అంతమవ్వాలి. ఇప్పుడే అతి సంబంధంలోకి మరియు ఇప్పుడే అంతే అతీతము, లైట్ హౌస్‌లో ఇమిడిపోయినట్లుగా ఉండాలి. ఈ అభ్యాసంతోటే స్థితి తయారవుతుంది మరియు అనేక ఆత్మలకు సాక్షాత్కారము జరుగుతుంది.
5. ఇప్పుడు సంగఠిత రూపంలో ఒక్క సెకండులో తమ సంకల్పాలకు బిందువు పెట్టి బిందు స్వరూపమై మనసు బుద్ధిని ఏకాగ్రం చేసే అభ్యాసం చెయ్యండి. స్టాప్ అనగానే సెకండులో వ్యర్థ దేహ భానము నుండి మనసు బుద్ధి ఏకాగ్రమైపోవాలి. ఇటువంటి కంట్రోలింగ్ పవర్‌ను రోజంతా ఉపయోగించండి. పవర్‌ఫుల్ బ్రేక్ ద్వారా మనసు-బుద్ధిని కంట్రోల్ చెయ్యండి, ఎక్కడ మనసు-బుద్ధిని పెట్టాలో అక్కడ సెకండులో పెట్టగలగాలి.
6. యోగములో కూర్చున్నప్పుడు ఇముడ్చుకునే శక్తి సెకండులో ఉపయోగించాలి. సేవా సంకల్పాలు కూడా మర్జ్ అయిపోవాలి, ఫుల్ బ్రేక్ పడేంతగా శక్తి ఉండాలి, ఢీలా బ్రేక్ కాదు. ఒకవేళ ఒక సెకండుకు బదులుగా ఎక్కువ సమయము పడితే ఇముడ్చుకునే శక్తి బలహీనంగా ఉందని అర్థం.
7. లైట్ హౌస్ మరియు మైట్ హౌస్ స్థితిని అనుభవం చెయ్యడానికి జ్ఞానము మరియు యోగము – ఈ రెండు శక్తులు లైట్ మైట్ సంపన్నంగా ఉండాలి, అప్పుడే మాస్టర్ సర్వశక్తిమంతులు అని అనబడతారు.
8. జ్వాలా స్వరూప స్థితిని అనుభవం చెయ్యడానికి స్మృతి అనే జ్వాల నిరంతరం ప్రజ్వరిల్లుతూ ఉండాలి. ఇందుకు సహజమైన విధి – సదా స్వయాన్ని సారథి మరియు సాక్షిగా భావిస్తూ ఉండటమే. ఆత్మ ఈ రథానికి సారథి అన్న స్మృతి స్వతహాగా ఈ రథము (దేహము)నుండి మరియు ఇతర దేహ భానాల నుండి అతీతంగా చేసేస్తుంది. స్వయాన్ని సారథిగా భావించినప్పుడు సర్వ కర్మేంద్రియాలు కంట్రోల్‌లో ఉంటాయి. సూక్ష్మ శక్తులు మనసు-బుద్ధి సంస్కారాలు కూడా ఆర్డర్ ప్రమాణంగా నడుచుకుంటాయి.

## జ్వాలాముఖి యోగము కోసం ప్రత్యేక స్వమానములు

1. నేను విశ్వంలో నలు వైపుల పరమాత్మ శక్తుల లైట్ మైట్‌ను వ్యాపింపజేసే మాస్టర్ సర్వశక్తిమంతుడను...
2. నేను ప్రకృతి యొక్క పంచ తత్వాలు, విశ్వంలోని సర్వాత్మలకు పరమాత్మ లైట్ మైట్‌ను ఇచ్చే లైట్ హౌస్‌ను...
3. నేను పతిత ఆత్మల పతిత సంస్కారాలను, వికారీ వృత్తిని, దృష్టిని భస్మం చేసే పవిత్ర సూర్యుడను...
4. నేను ప్రపంచంలో ఉన్న అపవిత్రత అనే చెత్తను భస్మం చేసే మాస్టర్ బీజరూప జ్వాలా స్వరూప ఆత్మను...
5. నేను ప్రపంచంలోని సమస్త ఆత్మల అసుర సంస్కారాలను కాల్చివేసే శివశక్తి ఆత్మను...

6. నేను మనసు, బుద్ధి సంస్కారాల యజమానిని, స్వరాజ్య అధికారిని, శక్తిశాలి మాస్టర్ జ్ఞాన సూర్య ఆత్మను...
7. నేను అందరి సంతాపమును, దుఃఖమును, బాధను, టెన్షన్‌ను, అనారోగ్యాలను దూరం చేసే మాస్టర్ దుఃఖహర్త సుఖకర్త ఆత్మను...

**జ్వాలాముఖి స్మృతి కొరకు ముఖ్యమైన ధారణలు**

1. పవిత్రత ధారణ సంపూర్ణ రూపంలో ఉన్నప్పుడు మీ శ్రేష్ఠ సంకల్పాల శక్తి, తపన అనే అగ్నిని ప్రజ్వలితం చేస్తుంది. ఆ అగ్నితో చెత్త అంతా (పాత స్వభావ సంస్కారాలు) భస్మమవుతాయి. అప్పుడు ఏది ఆలోచిస్తారో అదే జరుగుతుంది, విహంగ మార్గ సేవ జరుగుతుంది.
2. దృష్టి, వృత్తి మరియు కృతిలో పవిత్రతను విశేషంగా అండర్‌లైన్ చేసుకోండి. మూల పునాది అయిన తమ సంకల్పాలను శుభంగా చేసుకోండి, జ్ఞాన స్వరూపులుగా అవ్వండి, శక్తి స్వరూపులుగా అవ్వండి అప్పుడు మీ వైబ్రేషన్స్‌తో, వృత్తితో, శుభ భావనతో ఇతరుల మాయ సహజంగా పారిపోతుంది. ఒకవేళ ఎందుకు, ఏమిటి అన్న ప్రశ్నలలోకి వెళ్తే స్వయం యొక్క మాయ దూరమవ్వదు, ఇతరులదీ అవ్వదు.
3. పవర్‌ఫుల్ స్మృతి కోసం సత్యమైన హృదయపూర్వక ప్రేమ కావాలి. సత్యమైన హృదయం కలిగినవారు సెకండులో బిందువుగా అయ్యి బిందు స్వరూపమైన బాబాను గుర్తు చెయ్యగలరు. సత్యమైన హృదయం కలిగినవారు సత్యమైన సాహెబ్‌ను రాజీ చేసుకున్న కారణంగా బాబానుండి విశేషమైన ఆశీర్వాదాలు ప్రాప్తి చేసుకుంటారు, దీని ద్వారా వారు సహజంగానే ఒక్క సంకల్పంలో స్థితి అయ్యి జ్వాలా రూప స్మృతిని అనుభవం చెయ్యగలుగుతారు, పవర్‌ఫుల్ వైబ్రేషన్లను వ్యాప్తి చెయ్యగలుగుతారు. సత్యత యొక్క శక్తి ఉన్న కారణంగా బుద్ధి కూడా సమయానికి యుక్తియుక్తంగా, యథార్థ కార్యమును చేస్తుంది. ఎటువంటి చెడు కర్మ జరగదు.
4. ఎంత వీలైతే అంత అంతర్ముఖత అనే గుహలో ఉండండి. బాహ్యముఖతలోకి రాకండి. వ్యర్థ విషయాలలో సమయాన్ని ఇవ్వకండి. కర్మ చేస్తూ మధ్యమధ్యలో అశరీరిగా అయ్యే డ్రిల్‌ను చేస్తూ ఉండండి.
5. నేను ఆత్మను జ్యోతి రూపమును, భృకుటి మధ్యలో మెరుస్తున్న దివ్యమైన నక్షత్రమును, నా నలువైపుల ఒక ప్రకాశ వలయం ఉంది. తమ స్వరూపము అతి ప్రకాశము మధ్యలో ఉంది అన్న స్మృతి ఉండాలి మరియు అలాగే కనిపించాలి. అద్దంలో చూసుకున్నప్పుడు మీ ముఖం స్పష్టంగా కనిపించినట్లుగా జ్ఞానమనే దర్పణంలో తమ సూక్ష్మ రూపము స్పష్టంగా కనిపించాలి మరియు అనుభవం కావాలి. నడుస్తూ తిరుగుతూ మాట్లాడుతూ నేను లైట్ రూపమును, నేను ఫరిశ్తాను నడుస్తున్నాను, నేను ఫరిశ్తాను మాట్లాడుతున్నాను అని స్మృతి ఉండాలి.
6. ఎలా అయితే సూర్యుని కిరణాలు నిరంతరం ధరణి వైపుకే వస్తూ ఉంటాయో, సూర్యుని ఎదుట ఉంటే వేడి అనుభవం అవుతుందో అలాగే జ్ఞాన సూర్యుడైన శివబాబా సమ్ముఖంలో ఉండటం వలన ఆత్మ పరమ పవిత్రంగా అవుతుంది. సర్వ శక్తులతో ఛార్జ్ అవుతుంది. కావున నిరంతరం స్వయాన్ని జ్ఞాన సూర్యుడైన శివబాబా ఛత్రఛాయ క్రింద ఉన్నట్లుగా అనుభవం చేసుకోండి.
7. కర్మ చేస్తూ సదా ఈ స్మృతి ఉండాలి – నేను ఆత్మను నిమిత్తుడను, బాబా నన్ను విశ్వ సేవ కోసమై నిమిత్తం చేసి పంపారు కొద్ది సమయం కోసం. నేను ఆత్మను భృకుటిలో కూర్చుని కర్మేంద్రియాల ద్వారా కర్మను చేస్తున్నాను... ఈ శరీరము బాబా సేవార్థము ఉంది. నేను ఆత్మనైతే బాబాకు అయ్యాను, సేవార్థము బాబా నన్ను ఇక్కడకు పంపించారు. కార్యము చేసిన తర్వాత నేను నా వతనము వైపుకు తిరిగి వెళ్ళిపోతాను...

**జ్వాలాముఖి స్మృతి వలన లాభాలు**

1. మాస్టర్ సర్వశక్తివాన్ స్టేజ్ అంటే లైట్ మైట్ హౌస్ స్థితి. ఇప్పుడు స్టేజి మీదకు రావాలి అనగా స్మృతి జ్వాలా రూపంగా అవ్వాలి అప్పుడు మీ ఎదుట అందరూ దీపపు పురుగుల వలె మీ చుట్టూ తిరుగుతూ ఉంటారు.
2. స్మృతి యొక్క శక్తిశాలి కిరణాలు ఒక్క సెకండులో అనేక వికర్మల రూపీ కీటకాలను భస్మం చేస్తుంది. డాక్టర్లు కీటకాలను నాశనం చెయ్యడానికి విద్యుచ్ఛక్తి కిరణాలను ఇస్తారు, అలాగే స్మృతి కిరణాలు కూడా పని చేస్తాయి.
3. ఏ లెక్కాచారాలైనా అవి గత జన్మవి కావచ్చు, అనేక గత జన్మలవి కావచ్చు, తపన అనే అగ్నిస్వరూప స్థితి దానిని భస్మం చేసేస్తుంది. పాత లెక్కాచారాలన్నీ భస్మమైనప్పుడు స్వయాన్ని డబుల్ లైట్‌గా అనుభవం చేసుకుంటారు.

4. పవర్‌ఫుల్ స్మృతి ఒకేసారి రెండిటిని అనుభవం చేయిస్తుంది, ఒకవైపు స్మృతి అగ్నిగా అయ్యి భస్మం చేసే కార్యము, పరివర్తన చేసే పని చేస్తే మరో వైపు సంతోషము మరియు తేలికతనమును అనుభవం చేయిస్తుంది.
5. జ్వాలా స్వరూప స్మృతి వాతావరణాన్ని శక్తిశాలిగా చేస్తుంది. దీని ద్వారా నిర్బల ఆత్మలు శక్తి సంపన్నంగా అవుతాయి. అన్ని విఘ్నాలు సహజంగానే సమాప్తమవుతాయి. దీనితో పాత ప్రపంచపు వినాశన జ్వాలలు ఎగసి పడతాయి.
6. మీ స్మృతి జ్వాలా స్వరూపంగా ఉంటే బాబా సమానంగా పాప కటేశ్వరుడు, పాప హరణిగా అవుతారు. ఇటువంటి స్మృతియే మీ దివ్యమైన దర్శనీయమూర్తిని ప్రత్యక్షం చేస్తుంది. దీనితోటే దృష్టితో పావనంగా చేసే సేవ జరుగుతుంది.
7. ఇప్పుడింకా బాబా ప్రత్యక్షత మబ్బుల చాటుగానే ఉంది. మీ మాస్టర్ జ్ఞాన సూర్యుడు మరియు లైట్ మైట్ హౌస్ స్థితితో మబ్బులు వీడిపోతాయి మరియు సెకండులో ప్రత్యక్షత నగారా మ్రోగుతుంది.
8. వర్తమానములో వ్యాపించి ఉన్న భ్రష్టాచారము, అత్యాచారముల అగ్ని యోగాగ్నితో సమాప్తమవుతుంది. మీ తపన జ్వాలారూపంగా ఉండాలి, వృత్తిలో అందరి కళ్యాణ భావన ఉండాలి అప్పుడు ఈ తపన అనే అగ్ని ఆ అగ్నిని సమాప్తం చేస్తుంది మరియు సర్వాత్మలకు పరమాత్మ సందేశమును మరియు శీతల స్వరూపమును అనుభూతి చేయిస్తుంది.

టీచర్ అక్కయ్యలు విశేషంగా అందరికీ లక్ష్యాన్ని ఇచ్చి ఉదయము మరియు సాయంత్రము యోగ డ్రిల్ చేయించండి.

**కొన్ని సంకల్పాలు**

1. నేను ఆత్మను శివబాబాతో కంబైన్డుగా ఉన్నాను. భృకుటి సింహాసనంపై విరాజమానమైన నా నుండి సర్వ శక్తుల రంగు రంగుల కిరణాలు వెలువడుతున్నాయి. అవి ప్రపంచంలోని సర్వాత్మల దుఃఖమును, సంతాపమును, పీడను దూరం చేస్తున్నాయి. ప్రపంచంలో పెరుగుతున్న అశాంతి, చింత, ఉదాసీనత, పాత స్వభావ సంస్కారాల ప్రభావంతో ఆత్మలు ముక్తి అవుతున్నాయి...
2. నేను ఆత్మను మస్తక సింహాసనంపై విరాజమానమై ఉన్నాను. పవిత్రత సూర్యుడనైన నాతో స్వయంగా సర్వశక్తిమంతుడైన శివబాబా కంబైన్డుగా ఉన్నారు. నేను ఆత్మను అతి శక్తిశాలిని, ఫుల్ పవిత్రతతో సంపన్నంగా ఉన్నాను. ఆత్మనైన నా నుండి శ్వేత వర్ణ పవిత్ర కిరణాలు వెలువడి నిరంతరం నలువైపుల దూరదూరాల వరకు ప్రవహిస్తున్నాయి. ప్రపంచంలోని మూలమూలల వరకు పవిత్రత ప్రకాశము వ్యాపిస్తుంది...
3. నేను ఆత్మను నా ప్రకాశమయ ఫరిశ్తా యొక్క మెరిసే డ్రెస్‌ను వేసుకుని విశ్వ గ్లోబ్‌పై కూర్చున్నాను... నా శిరస్సుపై స్వయంగా సర్వశక్తిమంతుడైన శివబాబా ఛత్రఛాయ ఉంది. శివబాబా నుండి నిరంతరం సర్వ శక్తుల కిరణాలు ఆత్మనైన నా లోకి ప్రవేశిస్తున్నాయి... నా సర్వశక్తుల కిరణాలు వెలువడి ప్రకృతి యొక్క పంచ తత్వాల సహితంగా విశ్వంలోని సర్వాత్మల వరకు చేరుకుంటున్నాయి... అందరికీ, అన్నిటికీ సుఖము, శాంతి, ఆనందము ప్రేమ మరియు శక్తి యొక్క లోతైన అనుభూతి జరుగుతుంది.
4. శివబాబా యొక్క సర్వ శక్తుల మెరుస్తున్న కిరణాలు ఆత్మనైన నాపై పడుతున్నాయి. నేను ఆత్మను పూర్తిగా సమర్థంగా తయారవుతున్నాయి... నా నుండి వెలువడుతున్న కిరణాలు ప్రపంచంలో ఉన్న సర్వాత్మలలో నిండుతున్నాయి... ప్రపంచంలోని సర్వాత్మల దుఃఖము, బాధ, టెన్షన్, చింత మొ॥గు అన్ని అనారోగ్యాలు సమాప్తమవుతున్నాయి. సర్వాత్మలు పరమాత్మ శక్తులను అనుభవం చేసుకుంటున్నాయి. పరమాత్మ ప్రేమను అనుభవం చేసుకుంటున్నాయి.
5. ఇలా అనుభవం చెయ్యండి–బాబా యొక్క వరదానీ హస్తము నా శిరస్సుపై ఉంది... బాబా నా శిరస్సుపై చేయిని త్రిప్పుతూ నాకు ఎంతో ప్రేమను అందిస్తున్నారు, నన్ను సర్వశక్తులతో ఫుల్ ఛార్జ్ చేస్తున్నారు...బాబానుండి అపరిమితమైన ప్రేమ నాపై వర్షిస్తుంది... ఒకసారి పరంధామంలో శివబాబాను చూడండి, మరోసారి బాబాతో పాటు కంబైన్డ స్థితిని అనుభవం చెయ్యండి.

***విశేషమైన గమనిక:*** ఈ సూచన అందిన వెంటనే అన్ని సేవాస్థానాలలో జ్వాలాముఖి యోగము యొక్క అల వ్యాప్తి చేస్తారని, మీ మీ సెంటర్ల సమాచారమును మధువనానికి పంపిస్తారని ఆశిస్తున్నాము.